# విభిన్న సామర్థ్యపు వ్యక్తుల కోసం జాతీయ విధానం

## (National Policy for Persons with Disabilities)

సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ

(MINISTRY OF SOCIAL JUSTICE AND EMPOWERMENT)

**భారత ప్రభుత్వము**

**శాస్త్రి భవనస్, న్యూ ఢిల్లీ**

www.socialjustice.nic.in

मीरा कुमार
మీరా కుమార్

सामाजिक न्याय और
अधिकारिता मंत्री
भारत सरकार
शास्त्री भवन, नई दिल्ली - ११०००१
సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ

**భారత ప్రభుత్వము**

శాస్త్రి భవనన్, న్యూ ఢిల్లీ - 110001

10 ఫిబ్రవరి. 2006

***ముందుమాట***

నేను జాతీయ విధానాన్ని(జాతీయ విభిన్న సామర్థ్యం కలవారి కోసం విధానం) విడుదల చేయడాన్ని చాలా గౌరవంగా భావిస్తున్నాను. భారత రాజ్యాంగం హామీ ఇచ్చినట్టుగా సమానత, స్వేచ్ఛ, న్యాయం మరియు గౌరవంగా జీవించడమనేది సమాజంలోని అందరికి తప్పనిసరిగా ఉండవలసిన హక్కు. ముఖ్యంగా అంగ వైకల్యంతో భాదపడుతున్న వారిని సమాజంలో భాగస్వాములు చేయడానికి ఇది దోహదపడుతుంది. గత కొద్ది సంవత్సరాలుగా ఈ దిశగా సమాజం ధృక్పథంలో అంగవైకల్యానికి చెందిన వారి విషయంలో మంచి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. అంగ వైకల్యంతో వున్న వారిలో ఎక్కువభాగం మంది ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాస వసతులను ఉపయోగించుకొని సమాన అవకాశాలు పొంది అందరిలాగానే నాణ్యమైన జీవితాన్ని గడపుతున్నారు.

2. విభిన్న సామర్థ్యం కలిగిన వారికోసం తీసుకున్న భారత ప్రభుత్వ విధానాలు సత్ఫలితాలను అందిస్తున్నాయి. ఈ విధానం వల్ల వారికి వివిధ పథకాలు మరియు వివిధ సంస్థలలో పునరావాసం కల్పించి వారి మానవ వనరుల అభివృద్ధికి దోహదపడుతోంది. ఏది ఏమైనా ఒక సమగ్రమైన జాతీయ విధానం వుండవలసిన అవసరాన్ని గుర్తించింది. దీనివల్ల విభిన్న సామర్థ్యం కలవారికి మరింత మెరుగైన జీవనానికి సహాయపడుతుంది.

3. ఈ విధాన పత్రం బయటకు రావడానికి విలువైన సలహాలు ఇచ్చి మరియు సహకరించిన వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేస్తున్న నా సహోద్యుగులకు మరియు అధికారులకు ముఖ్యంగా విభిన్న సామర్థ్య కలవారి సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థల వారికి నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

4. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలకు చెందిన వారు ఈ విధానం అమలులో కూడా అవసరమైన తమ వంతు పాత్ర పోషించి విభిన్న సామర్థ్యం కలవారి జీవన విధానంలో మంచి మార్పులకు దోహదపడుతారని ఆశిస్తున్నాను.

Meira Kumar

**Meira Kumar (Smt.)**

**నెంబరు .3-1/1993-DD.III**

**భారత ప్రభుత్వం సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ**

(Ministry of Social Justice and Empowerment)

**విభిన్న సామర్ధ్యం కలవారి కోసం జాతీయ విధానం (**National Policy for Persons with Disabilities**)**

***పరిచయం***

సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం మరియు గౌరవము అందరి వ్యక్తులకు భారత రాజ్యాంగం హామీ ఇచ్చింది. అదే విధంగా విభిన్న సామర్ధ్యం కలిగిన వారిని సమాజంలో భాగస్వాములు చేస్తున్న విషయంలో కూడా ఇది తిరుగులేని , తప్పనిసరైన విషయమనేది నిర్వివాదాశం. గడచిన కొద్ది సంవత్సరాలుగా విభిన్న సామర్ధ్యం కలవారి పట్ల సమాజ ధృకృథంలో సానుకూల మార్పులు చోటుచేసుకుంటున్నవి. పునరావాసంతో పాటు సరైన సమాన అవకాశాలు కల్పిస్తే వికలాంగులు కూడా మంచి నాణ్యమైన జీవనాన్ని గడపగలరని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

2001 జనాభా లెక్కల సర్వే ప్రకారం, 2.19 కోట్లమంది అంగవైకల్యం కలిగి ఉన్నట్టు తెలుస్తోంది. వీరు మొత్తం దేశ జనాభాలో 2.13 శాతం ఉన్నారు. వీరిలో కంటి చూపులేని వారు, వినికిడి, మూగ ,నడవలేని స్థితిలోని వారు మరియు మానసిక వైకల్యం కలవారూ ఉన్నారు. వీరిలో 70 శాతం మంది విభిన్న సామర్ధ్యం కలిగిన వారు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్నారు. వికలాంగుల జనాభాలో 49 శాతం మందికి మాత్రమే అక్ష్యరాస్యత కలిగి ఉన్నారు . కేవలం 34 శాతం మంది మాత్రమే ఉద్యోగులుగా ఉన్నారు. ఇంతకు ముందు ఎక్కువ దృష్టి పెట్టిన వైద్య పునరావాసం స్థానంలో కొత్తగా సామాజిక పునరావాసం అవసరం అని గుర్తించడం జరిగింది.. వికలాంగులలో ఉన్న సామర్ధ్యాలను గుర్తించి వారిని సమాజపు ప్రధాన స్రవంతిలో వారి శక్తి సామర్థ్యాల మేరకు సమాజంలో భాగస్తులు చేయడానికి కృషి చేయడం జరుగుతోంది.. భారత ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం మూడు చట్టాలను తీసుకురావడం జరిగింది. అవి

i. విభిన్న సామర్ధ్యం కలవారి (సమాన అవకాశాలు, హక్కుల పరిరక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం) చట్టం ,1995 . ఇది వారికి విద్య, ఉపాధి, అడ్డంకులు లేని స్వేచ్ఛాయుత వాతావరణ కల్పన , సామాజిక భద్రత మొదలగు వాటి కొరకు ఉద్దేశించడమైనది.

ii. 1999లో ఏర్పాటు అయిన జాతీయ బహుళ వికలాంగత్వ మరియు మానసిక వికలాంగుల సంక్షేమ ట్రస్టు చట్టం కూడా వీరికి నాలుగు రకాలైన న్యాయ రక్షణ కల్పిస్తూ వారికి ఒక అభివృద్ధికరమైన వాతావరణం లో ఎంత వీలయితే అంత స్వేచ్ఛగా జీవించేందుకు తోడ్పడుతుంది.

iii. 1992 లో ఏర్పాటైన భారత పునరావాస మండలి చట్టం మానవ వనరుల అభివృద్ధి కోసం పునరావాస సేవలకు ఉద్దేశించినది.

3. న్యాయ సంబంధిత అంశాలకు అదనంగా వారికి కావలసిన మౌళిక వసతులు సౌకర్యాలు కల్పించడం జరిగింది. ఏడు జాతీయ సంస్థలు మానవవనరుల అభివృద్ధికి వివిధ రంగాలలో పనిచేస్తున్నాయి. వాటి పేర్లు..,

- శారీరక వికలాంగుల సంస్థ, న్యూఢిల్లీ
- జాతీయ గ్రుడ్డి వికలాంగుల సంస్థ, డెహ్రాడ్యూన్
- జాతీయ కీళ్ళు , ఎముకల వికలాంగుల సంస్థ, కోల్ కత
- జాతీయ మానసిక వికలాంగుల సంస్థ, సికిందరాబాద్
- జాతీయ మూగ వికలాంగుల సంస్థ, ముంబాయి
- జాతీయ పునరావాస శిక్షణ మరియు అధ్యయన సంస్థ, కటక్
- జాతీయ బహుళ వికలాంగత్వ సాధికారత సంస్థ ,చెన్నై

4. విభిన్న సామర్ధ్యం కలవారి పునరావాసం కోసం వివిధ రకాల పునరావాస సేవలు అందివ్వడానికి గాను అయిదు పెద్ద పునరావాస కేంద్రాలు పనిచేస్తున్నాయి. అవి కాక నాలుగు ప్రాంతీయ పునరావాస కేంద్రాలు , 120 దాకా జిల్లా స్థాయి పునరావాస కేంద్రాలు (DDRCs) పని చేస్తున్నాయి

పునరావాస కల్పనా రంగంలో దేశంలో వివిధ జాతీయ సంస్థలు ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ నేతృత్వంలో పనిచేస్తున్నాయి.. వాటిలో జాతీయ మానసిక ఆరోగ్య మరియు నరాల సైన్సెస్, బెంగుళూరు; ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ అఫ్ ఫిజికల్ మెడిసిన్ అండ్ రిహాబిలిటేషన్ , ముంబయి; ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ అఫ్ స్పీచ్ అండ్ హియరింగ్, మైసూరు; సెంట్రల్ ఇన్స్టిట్యూట్ అఫ్ సైకిట్రీ. , రాంచి మొదలగుని పనిచేస్తున్నాయి. అంతేగాక వీటితో పాటు దాదాపు 250 వివిధ ప్రైవేటు శిక్షణా సంస్థలు పునరావాస ఉద్యోగులకు శిక్షణను అందిస్తున్నాయి.

5. జాతీయ వికలాంగుల మరియు ఆర్థిక అభివృద్ధి సంస్థ (NHFDC) విభిన్న సామర్ధ్యత కలిగిన వారికి స్వయం ఉపాధి వ్యాపారాల నెలకొల్పుకొనుటకు గాను అవసరమైన పెట్టుబడిని వివిధ రాయితీలతో కూడిన ఋణాలను వివిధ రాష్ట్ర సంస్థల ద్వారా అందిస్తోంది.

6. పంచాయితీ రాజ్ సంస్థలు గ్రామ స్థాయిలో, మధ్య స్థాయి లో మరియు జిల్లా స్థాయిలో విభిన్న సామర్ధ్యం కలవారి సంక్షేమానికి పనిచేసే భాధ్యతలు అప్పజెప్పడం జరిగింది.

7. విభిన్న సామర్ధ్యం కలవారికి పూర్తి భాగస్వామ్యం మరియు సమానత్వం కల్పనకు ఉద్దేశించిన ఆసియా ఫసిపిక్ రీజియన్ తీర్మానంపై భారత దేశం సంతకం చేసింది. అంతే గాక బివాకో మిలినియం

ఫ్రేమ్ వర్క్ ఫర్ యాక్షన్ అనే హక్కులు మరియు అడ్డంకులు లేని స్వేచ్ఛ తో కూడిన భాగస్వామ్యత ఇవ్వడానికి ఉద్దేశించిన తీర్మానంపై కూడా భారత దేశం సంతకం చేసింది. భారత ప్రభుత్వం ప్రస్తుతం విభిన్న సామర్ధ్యత కలవారి రక్షణ మరియు అభివృద్ధి తో పాటు హక్కులు మరియు గౌరవమైన జీవనం అనే అంశంపై ఐక్యరాజ్యసమితి స్థాయిలో జరుగుతున్న చర్చలలో పాల్గొంటున్నది.

***జాతీయ విధాన పత్రం (National Policy Statement)***

8. అంగ వైకల్యంతో ఉన్న వారు కూడా దేశ మానవ సంపద అని వారి తగిన పరిస్థితులు కల్పించి వారిని సమాన అవకాశాలు అందించాల్సి ఉందని, వారి హక్కుల పరిరక్షణ చేస్తూ వారిని సమాజంలో పూర్తి భాగస్వాములు చేయవలసిన అవసరాన్ని జాతీయ విధానం గుర్తించినది.

ఈ విధానంలో ఈ క్రింది విషయాలపై దృష్టి సారించి పనిచేస్తుంది:

**I. వైకల్యం రాక మునపే నివారణ చర్యలు (Prevention of Disabilities)**

9. వికలాంగ కేసులలో చాలా వాటిని ముందుగానే రాకుండా నివారించ వీలువుంది అయితే దీనిపై గట్టి గా దృష్టి పెట్టవలసిన అవసరం ఉంది. ఈ వికలాంగ నివారణ పథకాలలో పెద్ద ఎత్తున అవగాహన చేయవలసి ఉంటుంది. ముఖ్యంగా గర్భం ధరించి ఉన్న సమయంలో తదనంతరం కూడా లోతుగా ఈ విషయమై పనిచేసి ఎక్కువ మందికి చేరేలా చర్యలు తీసుకోవలసి ఉంటుంది.

**II. పునరావాసం స్వరూపాలు (Rehabilitation Measures)**

10. పునరావాస కార్యక్రమాలను మూడు వేర్వేరు భాగాలుగా విభజించి చేపట్టవచ్చును.

i. శారీరక పునరావాసం, ఇది పూర్తిగా ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. సలహాలు మరియు సరైన వైద్య సహాయం అందించవలసి ఉంటుంది. దీంతో పాటు వారికి కావలసిన పరికరములు , ఉపకరణములు అందజేయవలసి ఉంటుంది. ఈ కార్యక్రమం తో కలిపి పునరావాసం పై పనిచేస్తున్న ఉద్యోగుల అభివృద్ధి కూడా చేపట్టడం జరుగుతుంది.

ii. విద్యా పునరావాసం , వృత్తి విద్యతో కలిపి చేపట్టవలసి ఉంటుంది. మరియు

iii. సమాజంలో గౌరవమైన జీవితం గడపడానికి కావలసిన ఆర్థిక పునరావాసం

**II A. శారీరక పునరావాస వ్యూహ్యాలు** (Physical Rehabilitation Strategies)

**(a) తక్కువస్థాయి లోనే గుర్తించి నయం చేయడం** (Early Detection and Intervention)

11. వికలాంగత్వం తక్కువ స్థాయిలో ఉన్నప్పుడే ముందుగా గుర్తించడం వల్ల దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు. మందుల ద్వారా లేదా మందులు లేకుండా కూడా ఈ చికిత్సను చేపట్టవచ్చును. అయితే

ముందుగా గుర్తించడం అనే విషయంపై ఎక్కువ దృష్టి సారించవలసిన అవసరం ఉంది. దీనికోసం కావలసిన సౌకర్యాలు కల్పించాలి. ప్రభుత్వం దీనికోసం కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలపై గ్రామీణ ప్రాంతాలలో తగిన ప్రచారం కల్పించవలసి ఉంటుంది.

**(b) సలహా మరియు వైద్య పునరావాసం** (Counseling & Medical Rehabilitation)

12. శారీరక పునరావాసం లో భాగంగానే వికలాంగులకు, కుటుంబ సభ్యులకు సలహాలు మరియు సామర్థ్యం పెంచే కార్యక్రమాలు చేపడుతారు. ఫిజియో థెరపీ, ఆక్యుపేషనల్ థెరపీ, సైకియో థెరపీ, పరికరముల అమరిక, దిద్దుబాటు, కంటి చూపు పరీక్షలు, కంటి చూపుకు అవసరమైన వస్తువుల పంపిణీ , స్పీచ్ థెరపీ, ఆడియోలాజికల్ పునరావాసం మరియు ప్రత్యేక విద్య లాంటి వాటిని ఇందులోకలిపారు. దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించారు. చురుకైన పాత్ర పోషించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం , స్థానిక ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, వికలాంగుల సంస్థలు వారి తల్లిదండ్రుల సంఘాల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నడుస్తుంది.

13. ప్రస్తుతం పట్టణ ప్రాంతాలలో పునరావాస సేవలు పెద్ద ఎత్తున అందుబాటులో ఉన్నాయి, ఇంకా 75 శాతం మంది వికలాంగులు గ్రామీణ ప్రాంతాలలోనివసిస్తున్నారు. ఈ సేవలు అందని వివిధ మారుమూల ప్రాంతాలకు కార్యకర్తలు అందించవలసిన అవసరం ఉంది. అలాగే ప్రైవేటు స్వంతంగా నడపబడుతున్న పునరావాస సేవా కేంద్రాలు నిర్ధేశించిన ప్రామాణికాలను పాటించవలసి ఉంది.

14. ఇంకా సేవలు చేరని గ్రామీణ ప్రాంతాలకు సేవలు అందించాలని కొత్తగా జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలను (DDRCs) రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏర్పాటు చేయనున్నారు.

15. జాతీయ ఆరోగ్య మిషన్ గుర్తింపు పొందిన ఆరోగ్య కార్య.కర్త (ASHA) లు గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న బలహీన మరియు బడుగు వర్గాలు వారి ఆరోగ్య అవసరాలు చూస్తారు. ఆ ఆశా కార్యకర్తలు మధ్యవర్తులుగా ఉండి అట్టడుగు స్థాయిలోని వికలాంగులకు సమగ్ర సేవలు అందిస్తారు.

**(c) ఉపకరణముల అందివ్వడం (Assistive Devices)**

16. భారత ప్రభుత్వం వికలాంగులకు కొత్తగా తయారైన సాంకేతిక విలువలు కలిగిన శాస్త్రీయంగా తయారైన అవసరమైన పరికరములు, ఉపకరణముల అందజేస్తున్నది. ఇవి ISI ప్రామాణికాలు కలిగి ఉండి శారీరక, సామాజిక మరియు మానసికంగా వికలాంగత్వ ప్రభావాన్ని తగ్గించి వారికి స్వేచ్ఛను ఇవ్వడం.

17. జాతీయ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా పునరావాస కేంద్రాలు మరియు స్వచ్ఛంద సంస్థలు వికలాంగులకు పరికరములు, ఉపకరణములు ప్రతి ఏడాది పంపిణీ చేస్తున్నాయి. అవి మూడు చక్రాల సైకిళ్ళు, చక్రాలు కుర్చీలు, కృతిమమైన కాళ్ళు,చేతులు, దంతాలు, రోజు వారీ పనులు చేసుకోవడానికి

అవసరమైన పనిముట్లు, నేర్చుకొనే సాధనాలు (బ్రెయిల్ వ్రాత పరికరములు , డిక్టాఫోన్ , సి.డి ప్లేయర్ / టేప్ రికార్డర్), తక్కువ కంటి చూపు ఉంటే పెంచే పరికరములు, గ్రుడ్డివారు నడిచే లాంటి పరికరములు, వినికిడి యంత్రాలు, విద్యా పరికరములు, సమాచార పరికరములు, మానసిక వికలాంగులకు సాయపడే మరియు అప్రమత్త పరిచే పరికరములు. ఈ పరికరములు ఇంతవరకు సేవలు అందని ,చేరని ప్రాంతాలకు అందేటట్లు చూడవలసిన అవసరం ఉంది.

18. ప్రైవేటు, పబ్లిక్ మరియు సంయుక్త భాగస్వామ్యంతో నడుస్తున్న సంస్థలు వికలాంగులకు ఎక్కువ ఉన్నత శ్రేణికి చెందిన పరికరములు తయారు చేస్తున్న వారికి ప్రభుత్వరంగంలోని బ్యాంకులు ఆర్థిక సహాయం అందజేస్తాయి.

**(d) పునరావాస నిపుణుల అభివృద్ధి (Development of Rehabilitation Professionals)**

19. వికలాంగుల పునరావాస కార్యక్రమాల నిర్వహణకు అవసరమైన మానవ వనరుల మదింపు మరియు అభివృద్ధి ప్రణాళికను ఎప్పటికప్పుడు తయారు చేయడం జరుగుతుంది. దీనివల్ల పునరావాస వ్యూహ్యాలు తక్కువ మంది నిపుణులు ఉండడం అనే కారణం వల్ల ఇబ్బందులకు గురికాదు.

**II B. వికలాంగుల విద్య (Education for Persons with Disabilities)**

20. సామాజికంగా, ఆర్థికంగా సాధికారత సాధించేందుకు విద్య అనేది ఒక ప్రభావవంతమైన సాధనం. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ఎ స్ఫూర్తితో విద్య ఒక ప్రాథమిక హక్కుగా ఉంది. మరియు వికలాంగుల చట్టం 1995 లోని సెక్షన్ 26, స్వేచ్ఛ, మరియు తప్పని సరి విద్య అందరి వికలాంగ పిల్లలకు 18 సంవత్సరాల వరకు అందివ్వవలసి ఉంది. 2001 జనాభా లెక్కల ప్రకారం , 51 శాతం మంది వికలాంగులు నిరక్ష్యరాస్యులు. ఇది చాలా పెద్దశాతమనే చెప్పాలి. వికలాంగులను ప్రధాన స్రవంతిలో భాగం చేయడానికి గాను వారికి తగిన భాగస్వామంతో కూడిన విద్యను సాధారణ విద్య పద్ధతి తో పాటు అందించవలసి ఉంది.

21.ఎనిమిద సంవత్సరాలలో 6-12 సంవత్సరాల లోపు పిల్లలందిరికీ (వికలాంగ పిల్లలతో కలిపి), ప్రాథమిక విద్య అందించాలని ప్రభుత్వం సర్వ శిక్షా అభయాన్ ను (SSA) 2010 లో ప్రారంభించింది. వికలాంగ పిల్లల సమగ్ర విద్యా పథకం క్రింద 15-18 సంవత్సరాల వయస్సు లో ఉన్న వికలాంగ పిల్లలకు ఉచిత విద్య అందించాలని ప్రభుత్వం సంకల్పించింది.

22. సర్వ శిక్షా అభయాన్ క్రింద విద్యను కొనసాగించడానికి వివిధ రకాలైన విద్య అవకాశాలు, నేర్చుకొను పని ముట్లు, పరికరములు, ప్రయాణ సౌకర్యమైన పరికరములు సహాయ సేవలు మొదలగునవి వికలాంగ విద్యార్థులకు అందుబాటులో కల్పించడం జరిగింది. ప్రత్యామ్యాయ పాఠశాలలు మరియు సార్వజనీన పాఠశాలలకు, దూరవిద్య . ప్రత్యేక పాఠశాలలు, అవసరమైన దగ్గర నెలకొల్పిన ఇంటి వద్దే విద్యా పాఠశాలలు, తిరిగి చదువు చెప్పే టీచర్లు ఉన్న పాఠశాలలు, పరిష్కారవంతమైన భోధన, రోజులో

కొంతసేపు నడిచే తరగతులు, సామాజిక ఆధారిత పునరావాస కేంద్రాలు (CBR) మరియు వృత్తి విద్య అందించు పాఠశాలలకు ఇది వర్తింపజేశారు.

23. ఐ.ఇ.డియసి. పథకం రాష్ట్ర ప్రభుత్వాలు, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా అమలు జరుగుతోంది. ఈ పథకం క్రింద వివిధ రకాలైన సౌకర్యాలకు మరియు విద్యకు 100శాతం ఆర్థిక సహాయం అందుతుంది. దీని క్రింద ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం, పుస్తకాలు మరియు స్టేషనరి, యూనిఫామ్, రవాణా, కంటి చూపు లేని వారికి చదువేందుకు భత్యాలు, వసతి భత్యాలు, పరికరముల వ్యయం, అడ్డంకిగా ఉన్న నిర్మాణాల తొలిగింపు మరియు మరమ్మత్తులు, ఉత్పత్తి మరియు కొనుగోలు చేయు భోధనా పరికరములు, శిక్షణా మరియు సాధారణ ఉపాధ్యాయులు, శిక్షణా గదికి కావలసిన పరికరములకు నిధులు అందజేస్తారు.

24. ప్రభుత్వం తరపున తరచూ సర్వేలు నిర్వహించి వికలాంగ పిల్లలను గుర్తించే విధానం మెరుగవ్వాలని, వారిని సరైన పాఠశాలలో చేర్పించి, వారు విజయవంతంగా చదువు పూర్తయ్యే వరకు అందరు కలసి ఉమ్మడి కలసి వారికోసం యోచించాలసిన అవసరం ఉందని గుర్తించడం జరిగింది. ప్రభుత్వం తరపు నుండి వికలాంగ పిల్లలకు సరైన నేర్చుకొనే వస్తువులు, పుస్తకాలు అందివ్వ వలసి ఉంది. అంతేగాక శిక్షణ పొంది , వికలాంగుల పట్ల సహాయనుభూతి కలిగిన వారిని అర్థం చేసుకోగలిగిన ఉపాధ్యాయులను మరియు పాఠశాలలను ఏర్పాటు చేయవలసి ఉంది. ఇవి వారికి అందుబాటులో ఉండడంతో పాటు వికలాంగులకు అన్ని విధాలా సరిపోయేలా తీర్చి దిద్దాల్సి ఉంది.

25. భారత ప్రభుత్వం వికలాంగ విధ్యార్థులకు వారి ఉన్నత చదువులు చదివేందుకు గాను ఉపకార వేతనాలు అందజేస్తున్నది. ప్రభుత్వం ఈ ఉపకార వేతనాలను కొనసాగించి ఇంకా ఎక్కువ మందికి అందేలా చర్యలు తీసుకోవాలి.

26. వివిధ ఉత్పత్తి కార్యక్రమాలకు, నైపుణ్యాలకు సరిపోయోలా సాంకేతిక మరియు వృత్తి విద్య ఉండవలసిన అవసరం ఉంది. దీనికోసం ఇప్పటికే ఉన్న సంస్థలను దత్తత తీసుకొని లేదా ఇంతవరకు సేవలు అందని, చేరని ప్రాంతాలలో వేగవంతంగా సంస్థలను ఏర్పాటును ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ వృత్తి విద్యా శిక్షణ ఇప్పించేందుకు స్వచ్ఛంద సంస్థలను కూడా ప్రోత్సహించడం జరుగుతుంది.

27. వికలాంగులు మరింత ఉన్నత చదువులు చదువడానికి గాను వారికి విశ్వవిద్యాలయాలు, సాంకేతిక సంస్థలు మరియు ఇతర సంస్థలను అందుబాటులోకి తేవడం జరుగుతుంది.

### II C. వికలాంగుల ఆర్థిక పునరావాసం (Economic Rehabilitation of Persons with Disabilities)

28. వికలాంగులకు ఆర్థిక పునరావాసం అంటే అందులో వేతనంతో కూడిన ఉపాధి మరియు స్వయం ఉపాధి అను రెండు అంశములు ఇమిడి ఉన్నాయి. వృత్తి పునరావాస కేంద్రాలు మరియు వృత్తి శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసి దాని ద్వారా సేవలు అందివ్వడం. గ్రామీణ, పట్టణాలలోని రెండు ప్రాంతలకు

చెందిన వికలాంగులు అవకాశాలు పెరిగి తద్వారా వారు ఉత్పత్తి దాయకమైన మరియు లాభదాయకమైన ఉపాధి పొందగలరు. వికలాంగులలో ఆర్థిక సాధికారత అనేది ఈ క్రింది విదంగా సాధించవచ్చును.

**(i) ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగం** (Employment in Government Establishments)

1995 పి.డబ్ల్యూ.డి. చట్టం మేరకు గుర్తించిన ఉద్యోగాలలో ప్రభుత్వవిభాగాలలోను, ప్రభుత్వ రంగ సంస్థలలోను(PSUs) 3 శాతం రిజర్వేషన్లు కల్పించడం జరిగింది.

వివిధ మంత్రిత్వ శాఖలలోనూ,ప్రభుత్వ విభాగాలలోనూ రిజర్వేషన్లు గుర్తించిన ఉద్యోగాలలో ఇలా ఉంది. గ్రూపు ఎ, బి, సి మరియు డి లలో వరుసగా 3.07 శాతం, 4.41 శాతం, 3.76 శాతం మరియు 3.76 శాతం ఉంది. అదే ప్రభుత్వ రంగ సంస్థలలో రిజర్వేషను పరిస్థితి చూస్తే గ్రూపు ఎ, బి, సి మరియు డి లలో వరుసగా 2.78 శాతం, 8.54శాతం, 5.04 శాతం, మరియు6.75 శాతం ఉంది. 1995 పి.డబ్ల్యూ.డి. చట్టం మేరకు గుర్తించిన ప్రభుత్వ ఉద్యోగాలలోను, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగాలలోనూ రిజర్వేషన్లు తప్పనిసరిగా పాటించవలసి ఉంది.2001లో గుర్తించిన ఉద్యోగాల వివరాలు సమీక్షించవలసిన మరియు ఇప్పటి పరిస్థితికి అనుగుణంగా సవరించవలసి ఉంది.

**(ii) ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు (**Wage employment in Private sector**)**

వికలాంగులకు సరైన నైపుణ్యాలు పెంచడం ద్వారా వారికి ప్రైవేటు రంగంలో ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ప్రోత్సహించడం అవుతుంది. వృత్తి పునరావాసం మరియు శిక్షణా కేంద్రాలు ఈ నైపుణ్యాలను పెంచడంలోను, వారి శక్తి సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకొనివారి సేవల పరిధిని పెంచేందులోనూ కృషి చేస్తున్నాయి. సేవారంగంలో విపరీతంగా పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలను అందుకోవడానికి గాను వికలాంగులకు తగిన విధంగా నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం వల్ల ప్రస్తుతమున్న మార్కెట్ అవసరాలను సరిపోతాయి. ప్రైవేటు రంగంలో పనిచేస్తున్న వికలాంగులకు ప్రోత్సాహంగా ముందుస్తు చర్యలు తీసుకోవాలి. అవి వారికి బహుమతులు, అవార్డులు, పన్ను మినహాయింపులు మొదలగునవి అందజేయవలసి ఉంది.

**(iii) స్వయం ఉపాధి (**Self-employment**)**

సంఘటిత రంగంలో ఉద్యోగ అవకాశాలు చాలా నెమ్మదిగా పెరుగుదల ఉందన్న విషయాన్ని గుర్తించి దానితో పాటు వికలాంగులకు స్వయం ఉపాధి ఏర్పాటును పెంచవలసి ఉంది. ఇది వృత్తి విద్య మరియు నిర్వహణ శిక్షణల ద్వారా సాధించవలసి ఉంది. అంతేగాక ప్రస్తుతం ఇస్తున్న యన్.హెచ్.ఎఫ్.డి.సి. ఋణాలలో నిబంధనల సడలింపు చేయడం మరియు లావాదేవీలలో పారదర్శకత పెంచి ఋణాల ఇచ్చే పద్ధతులను ఇంకా సులభతరం చేయవలసి ఉంది. ప్రభుత్వం కూడా స్వయం ఉపాధిని ప్రోత్సహించే విధంగా వారికి బహుమతులు, పన్ను మినహాయింపులు, విధులలో సడలింపులు, వ్యాపారం చేస్తున్న

వికలాంగులకు సరుకులు కొనుగోలు చేయడంలోనూ మరియు సేవలు పొందడంలోనూ వారికి ప్రాధాన్యత ఇవ్వడం చేయవలసి ఉంది. వికలాంగుల చే ఏర్పడిన స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయంలో కూడా ప్రాధాన్యం ఇవ్వవలసిన అవసరం ఉంది.

## III. మహిళా వికలాంగులు (Women with disabilities)

29. 2001 జనాబా లెక్కల ప్రకారం 93.01 లక్షల మంది మహిళలు అంగవైకల్యంతో ఉన్నట్టు తెలిసింది. ఇది మొత్తం వికలాంగుల జనాభాలో 42.46 శాతం ఉంది. అంగవైకల్యంతో ఉన్న మహిళలకు వారు మోసపోకుండా, లైంగిక వేధింపులకు గురిగాకుండా వారికి రక్షణ కల్పించవలసి ఉంది. వారి ప్రత్యేక అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించి విద్య, ఉపాధి కల్పించడంతో పాటు ఇతర రకాల పునరావాస సేవలు అందించవలసి ఉంది. ప్రత్యేక విద్య మరియు వృత్తి శిక్షణలు సౌకర్యాలు నెలకొల్పడం . వికలాంగ మహిళలు వివక్షతకు గురికాకుండా వారి కుటుంబాల వారు వారిని ఆదరించేటట్టు, సహాయం చేసేటట్టు, లాభదాయకమైన వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడానికి గాను పునరావాస కార్యక్రమాలు చేపట్టవలసి ఉంది. ప్రభుత్వం వికలాంగ మహిళలకు చేపట్టే వివిధ ప్రాజెక్టులలో కనీసం 25 శాతం మందైనా మహిళలు మొత్తం లబ్దిదారులలో ఉంటే ప్రోత్సహించాలి.

30. వికలాంగ మహిళలకోసం ఏర్పాటు అయ్యే వసతి గృహాలు, తక్కువకాలం నివాసముండే హోమ్ లను, వృద్ధాశ్రమాలను చేపట్టడానికి అవసరమయ్యే చొరవ తీసుకోవాలి.

31. వికలాంగ మహిళలు తమ పిల్లలను చూసుకోవడానికి వీలులేని స్థితిలో ఉంటారు. వారికి తగిన ఆర్థిక సహాయం అందజేయగలిగితే వారు పిల్లలను చూసుకోవడానికి గాను వేరే వారిని నియమించుకుంటారు. అలాంటి సహాయం ఇద్దరు పిల్లల వరకు మాత్రమే రెండు సంవత్సరాలకు మించకుండా ఇవ్వవలసి ఉంటుంది.

## IV. అంగవైకల్యం కలిగిన పిల్లలు (Children with Disabilities)

32. అంగవైకల్యం కలిగిన పిల్లలు సమాజంలో చాలా సమస్యలు ఎదుర్కొంటున్న వారుగా ఉంటారు. వారిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఉంది. దీని కోసం ప్రభుత్వం ఈ క్రింది చర్యలు తీసుకుంటోంది:

i. వికలాంగ పిల్లల సంరక్షణ హక్కు , వారి రక్షణ మరియు భద్రత కల్పనకు హామీ ఇవ్వడం జరిగింది.

ii. అభివృద్ధితో కూడిన గౌరవ ప్రదమైన జీవనం గడపడానికి మరియు సమానంగా అందరితో పాటు బతకడానికి వారికి వున్న హక్కులను కాపాడటం . వారు అభివృద్ధి చెందేందుకు తగిన పరిస్థితులను కల్పించడం. సమాన అవకాశాలను ఉపయోగించుకొని వారు సంపూర్ణంగా భాగస్వాములుగా వారికి చట్టం కల్పించిన హక్కులను వినియోగించుకోవడం.

iii. విద్య, ఆరోగ్యం, వృత్తి విద్యలతో వారికి వికలాంగ పిల్లలకు కల్పించిన పునరావాస సేవలలో భాగస్వాములు చేసి వారు వాటి సేవలను సక్రమంగా అందుకోనే విధంగా చూడడం.

iv. వికలాంగుల పిల్లల అభివృద్ధి కి తగిన హామీ ఇచ్చి వారి ప్రత్యేక అవసరాలను దృష్టిలో ఉంచుకొని వారి సంరక్షణ , తీవ్రమైన వికలాంగ సమస్యలనుండి వారికి సరైన రక్షణ కల్పించడం

**V. అడ్డంకులు లేని స్వేచ్ఛాయుత వాతావరణం (Barrier-free environment)**

33. అడ్డంకులు లేని స్వేచ్ఛాయుత వాతావరణం వికలాంగులకు కల్పించగలిగితే వారు భద్రతగా, స్వేచ్ఛగా బతుకగలరు. వారికి అందుబాటులోని వసతులను, సౌకర్యాలను వినియోగించుకొనగలరు.

అడ్డంకులు లేని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పన ప్రధాన ఉద్దేశం ఏమిటంటే వికలాంగ పిల్లలు వారి రోజావారీ పనులు వారి చేసుకొని ఎవరిపై ఆధారపడకుండా జీవనం సాగించగలరు. అంతేగాక వికలాంగులకు గరిష్టంగా వీలయినంత మేరకు భవనాలు, స్థలాలు, ప్రయాణాల పద్ధతిలో వారికి అడ్డంకులు లేకుండా చేయవలసిన అవసరం ఉంది.

**VI. వికలాంగ ధృవీకరణ పత్రం మంజూరు (Issue of Disability Certificates)**

34. భారత ప్రభుత్వం వికలాంగులకు ధృవీకరణ పత్రాలు ఇవ్వడానికి మార్గదర్శక సూత్రాలు, పద్ధతులను జారీ చేసింది. ఎలాంటి ఇబ్బందులు లేకుండా , తక్కువ సమయంలో వీటిని వారు పొందడానికి సరళతరమైన, సులభమైన రీతిలో , పారదర్శకంగా మరియు వినియోగదారుడికి అర్థం అయ్యేలా రూపొందించడం జరిగింది.

**VII. సామాజిక భద్రత (Social Security)**

35. వికలాంగుల పిల్లల సంరక్షణకు వారి రోజు వారీ నిర్వహణ ఖర్చులు వారిని చూసుకొంటున్న కుటుంబాలకు, సంరక్షకులకు అదనపు ఖర్చుగా మారుతున్నాయి. ముఖ్యంగా రోజువారీ ఖర్చులు, మందులు, ప్రయాణం, ఉపకరణముల కొనుగోలు మొదలగునవి. అందుకని వారికి సామాజిక భద్రత కల్పించడమన్నది చాలా విస్తృతమైన అర్థంలో చూడాలి.కేంద్ర ప్రభుత్వం వికలాంగులకు , వారి సంరక్షకులకు పన్ను మినహాయింపును అందిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు వికలాంగులకు నిరుద్యోగ భృతిని అందజేస్తున్నాయి. అంతే గాక రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులను ప్రోత్సహించే విధంగా సమగ్రమైన సామాజిక భద్రత విధానాన్ని అమలు చేస్తున్నాయి.

36. బహుళ మానసిక వికలాంగులైన పిల్లలు తల్లిదండ్రులు ఎప్పుడూ భవిష్యత్తుపై ఆందోళన పడుతుంటారు. ఒకవేళ తాము మృతి చెందితే పిల్లల పరిస్థితి ఏమిటనేది వారికి ఎప్పుడూ వేధించే ప్రశ్నగా ఉంటోంది. జాతీయ విభిన్న తరహా మానసిక వికలాంగుల ట్రస్టు వారికి న్యాయ పరమైన సంరక్షకులను స్థానిక కమిటీల ద్వారా ఎంపికచేస్తుంది. దాంతో పాటు వారికి సహాయ సంరక్షక పథకాన్ని

ప్రారంభించి వారిక తగిన ఆర్థిక భద్రతను కల్పించడానికి , తద్వారా వదిలి వేయబడిన, తిరస్కరించబడిన వికలాంగ పిల్లలకు సేవలు అందించేందుకు సహాయక ఖర్చులను చెల్లించడం జరుగుతోంది. ఈపథకం ప్రస్తుతం కొన్ని జిల్లాలలోనే అమలులో ఉంది. దశలవారీగా అన్ని ప్రాంతాలలోనూ అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

**VIII. స్వచ్ఛంద సంస్థల ఏర్పాటు** (Promotion of Non-Governmental Organizations (NGOs))

37. స్వచ్ఛంద సంస్థల ఆవశ్యకతను జాతీయ విధాన పత్రంలో గుర్తించడం జరిగింది. స్వచ్ఛంద సంస్థల సరైన సేవలు అందించడంలో సంస్థాగతమైన కీలకపాత్ర పోషిస్తున్నట్టు ప్రభుత్వం కితాబునిచ్చింది. స్వచ్ఛంద సంస్థల రంగం చాలా వేగంగా పెరుగుతున్నది. వికలాంగులకు సేవలు అందించడంలో కూడా ఈ రంగం చెప్పుకోదగ్గ పాత్ర పోషిస్తున్నది. ఇంతేగాక వీటిలో కొన్ని సంస్థలు మానవవనరుల అభివృద్ధి మరియు అధ్యయన విషయాలపై పనిచేస్తున్నాయి.ప్రభుత్వం కూడా ఈ స్వచ్ఛంద సంస్థలను విధానాల రూపకల్పనలోను, ప్రణాళికలు, అమలు, పర్యవేక్షణ మరియు వికలాంగులకు సంబంధించిన వివిధ అంశాలపై వారి సలహాలు తీసుకుంటున్నది. స్వచ్ఛంద సంస్థలతో చర్చించడం వల్ల వివిధ వికలాంగులు సమస్యలకు పరిష్కారం చేయగలుగుతున్నది. ముఖ్యంగా ప్రణాళిక, విధానాల రూపకల్పన మరియు కార్యక్రమాల అమలులో వీరితో చర్చిస్తున్నది. అంతేగాక వివిధ స్వచ్ఛంద సంస్థలు కలిసి ఏర్పాటు చేసుకొనే వేదికలకు, సమాచార మార్పిడికి మరియు మంచి ఆచరణ పద్ధతులు ఒకరినొకరు తెలుసుకోవడానికి తగిన సహకారం అందించి ప్రోత్సహిస్తున్నది. ఈ క్రింది తెలిపిన కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. :-

i. వికలాంగులతో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు నిర్వహిస్తున్న పెద్ద కార్యక్రమాలను బట్టి వాటి వివరాలను సేకరించి ప్రాంతాల వారీగా వారిని గుర్తించడం ఒక వివరాల పుస్తకం తేవడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం/రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సహాయం మరియు వారి సామర్థ్యపు స్థితిని తెలుపుతూ, ఆర్థిక మరియు మానవ వనరుల వివరాలు నివేదికలో పొందుపరచడం జరిగింది. అంతేగాకు ఈ వివరాల పుస్తకంలో వికలాంగుల సంస్థలు, కుటుంబాల సంఘాలు మరియు వికలాంగుల పిల్లల తల్లిదండ్రులతో ఏర్పడిన సంప్రదింపుల సంఘాలను కూడా ఈ వివరాల పుస్తకంలో విడివిడిగా గుర్తించి నమోదు చేశారు,

ii. రాష్ట్రాల వారీగా/ప్రాంతాల వారీగా స్వచ్ఛంద సంస్థల ఉద్యమం అభివృద్ధిలో తారతమ్యాలు ఉన్నాయి. అయితే ఇంతవరకు సేవలు అందని ప్రాంతాలలో, దూరమైన ప్రాంతాలలో పనిచేసే సంస్థలకు ప్రాధాన్యత కల్పించడం జరుగుతోంది. పేరు పొందిన స్వచ్ఛంద సంస్థలను కూడా ఇలాంటి ప్రాంతాలలోనే పనిచేసేందుకు ప్రోత్సహిస్తుండడం జరుగుతోంది.

iii. కనీస స్థాయి విలువలు, నైతిక అంశాలను స్వచ్ఛంద సంస్థలు పాటించే విధంగా ప్రోత్సహించడం జరుగుతోంది.

iv. స్వచ్ఛంద సంస్థలు వారి సిబ్బంది శిక్షణకు గాను కావలసిన అవకాశాలను కల్పించడంతో పాటు వారికి ఇంతకుముందే పొందిన నిర్వహణ శిక్షణ, నైపుణ్యాల అంశాల పట్ల మరింత పెంచుకునేందుకు సహాయం చేస్తుండడం జరుగుతోంది. ముఖ్యంగా పారదర్శకత, జవాబుదారీతనం, సులభతరమైన పద్ధతుల అమలు మొదలుగునవి. ఈ అంశాలు ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు మధ్య భాగస్వామ్య బంధాన్ని పెంపొందించగలదు.

v. స్వచ్ఛంద సంస్థలు కేవలం ప్రభుత్వం ఇస్తున్న గ్రాంటులు, నిధులపై ఆధార పడకుండా వారు తమ స్వంత మార్గాలలో కూడా నిధులు సేకరించడాన్ని ప్రోత్సహించడం జరుగుతుంది. దీనివల్ల ఈ రంగంలో నిధుల కొరత లభ్యత ఉంటుంది.పథకాల వారీగా నిధులు, సహాయం చేయడం వల్ల ఉన్న నిధులతోనే గరిష్టంగా ఎక్కువ సంస్థలకు సహాయం చేసే అవకాశం ఉంటుంది. ఈ విధమైన వనరుల సేకరణలో కూడా స్వచ్ఛంద సంస్థలకు శిక్షణలు ఇవ్వడం జరుగుతోంది.

**IX. వికలాంగులకు సంబంధించిన సాధారణ సమాచారం సేకరణ** (Collection of regular information on Persons with Disabilities)

38. వికలాంగులకు సంబంధించి వారి ఆర్థిక, సామాజిక స్థితిగతుల వివరములు తరచూ సేకరించి వారికి సంబంధించిన వివరాలను క్రోడీకరించి, విశ్లేషించాలసిన అవసరం ఉంది. జాతీయ నమూనా సర్వే సంస్థ 1981 నుంచి వికలాంగులకు సంబంధించిన వివరాలను పది సంవత్సరాలకు ఒకసారి సేకరిస్తున్నది. 2001 సంవత్సరం నుండి వికలాంగులకు సంబంధించి వివరాలు సేకరించడానికి కార్యక్రమం మొదలయింది. జాతీయ నమూనా సర్వే సంస్థ కనీసం 5 సంవత్సరాలకు ఒకసారైనా వికలాంగులకు చెందిన వివరాలు సేకరించవలసి ఉంది. సేకరించిన వివరాలలో తేడాలు మరియు తీసుకున్న నిర్వచనాలు ఒక సంస్థకు ఇంకోక సంస్థ సరిపోల్చి చూసుకోవలసి ఉంది.

39. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఒక సమగ్రమైన అంతర్జాల పేజీ (వెబ్ సైట్) ను తయారు చేయనుంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉన్న సంస్థలు రెండూ కూడా తమ సంస్థలకు స్వంత అంతర్జాల పేజీ (వెబ్ సైట్) తయారు చేసుకుంటే కంటికి ఇబ్బంది రాని చదువుకునే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవచ్చు.

**X. అధ్యయనం (Research)**

40. వికలాంగుల జీవన విధానం, సామాజిక ఆర్థిక స్థితి గతులు, సంస్కృతీ మెరుగుపడాలంటే అధ్యయనం దానికి సహాయపడుతుంది. పూర్వ ప్రాథమిక విద్యా పద్ధతులు,వినియోగదారులకు బాగా ఉపయోగపడే విధమైన పరికరములు, ఉపకరణముల అభివృద్ధి మరియు వికలాంగత్వానికి సంబంధించిన అన్ని విషయాలకు అధ్యయనం ప్రభావితం చేస్తుంది. దీనివల్ల వికలాంగుల జీవన విధానంలో చెప్పుకోదగ్గ మార్పులేగాక, సమాజంలో వారి సమస్యలకు సక్రమంగా స్పందించే విధంగా

వారు అభివృద్ధి చెందుతారు. ఎక్కడయితే వికలాంగులకు సంబంధించిన విషయాలు అధ్యయనం చేయడంలో వికలాంగులను వారి కుటుంబ సభ్యులను అభిప్రాయం తీసుకోవండం తప్పని సరి.

**XI. ఆటలు మరియు ఉల్లాస కార్యక్రమాలు మరియు సాంస్కృతిక జీవనం (Sports, Recreation and Cultural life)**

41. ఆటల వల్ల ఏర్పడే ఆరోగ్య మరియు సామాజిక ఉత్సాహం తీసివేయలేము. వికలాంగులైన పిల్లలు ఆటలు మరియు ఉల్లాస కార్యక్రమాలలో పాల్గొనే, సాంస్కృతిక వసతులు పొందేందులోనూ హక్కును కలిగి ఉన్నారు. ప్రభుత్వం దానికి అవసరమైన అవకాశాల కల్పించి వారు ఆటలు, ఉల్లాస కార్యక్రమాలలో ,సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొనేటట్లు చేయవలసి ఉంది.

**XII. వికలాంగులను ఉద్దేశించిన ఇదివరకే ఉన్న చట్టాలలో అవసరమైన సవరణలు చేయడం** (Amendments to existing Acts dealing with the Persons with Disabilities)

42. 1995 లో చేసిన వికలాంగుల (సమాన అవకాశాలు, హక్కుల రక్షణ మరియు పూర్తి భాగస్వామ్యం) చట్టం అమలులోకి వచ్చి అప్పుడే పది సంవత్సరాలు అయింది. చట్టం అమలులో గడించిన అనుభవంతో మరియు వికలాంగుల రంగంలో వచ్చిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అవసరమైతే చట్టంలో సవరణలు చేయవలసి ఉంది. సవరణలు చేసే ముందు ఈ రంగంలో సంబంధించి పనిచేస్తున్న వారిని సంప్రదించి సవరణలు చేపట్టవలసి ఉంటుంది. అందులో ముఖ్యంగా ఆర్.సి.ఐ మరియు జాతీయ ట్రస్టు చట్టాలను అవసరమైతే సమీక్షించి మరియు అవసరమనుకుంటే సవరణలు చేసుకోవాలి.

***ముఖ్యంగా దృష్టి పెట్టవలసిన అంశాలు (Principal Areas of Intervention)***

**I. నివారణ, తొలిదశలోనే గుర్తించడం మరియు దృష్టి పెట్టడం** (Prevention, Early Detection and Intervention)

43. వికలాంగ సమస్యను రాకుండా చూడడం, తొలిధశలోనే గుర్తించడం అనే విషయాలు చేయాలనుకుంటే ఈ క్రింది చర్యలు చేపట్టవలసి ఉంటుంది. :

i. స్థానికంగా, ప్రాంతీయంగా మరియు జాతీయ స్థాయిలోను (చిన్న పిల్లలకు మరియు గర్భవతులకు) పోలియో చుక్కలు, టీకాలను వేసే కార్య క్రమాలను చేపట్టాలి. అలాగే ప్రజా ఆరోగ్యం మరియు పారిశుద్ధ్యం కార్యక్రమాలను మరింత విస్తరించవలసి ఉంటుంది..
ii. అవసరమైనంత మంది వైద్య మరియు పారా వైద్య సిబ్బందికు శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది. సరైన పరికరములు కలిగి దీంతో పాటు వారు తొలిదశలోనే అంగవైకల్యాన్ని పిల్లలో గుర్తించగలిగి ఉండాలి.

iii. వైద్య మరియు పారా వైద్య సిబ్బంది కి మరియు ఆంగన్ వాడీ కార్యకర్తలకు అంగవైకల్యం నివారణ, తొలిదశలోనే గుర్తించడం అన్న అంశాలపై అవసరమైన శిక్షణా పద్ధతులను మరియు వసతులను అందుబాటులోకి తేవాలి.

iv. డిప్లొమా, డిగ్రీ మరియు పోస్టుగ్రాడ్యుయేషన్ లాంటి వైద్య విద్య చదువుతున్న వారికి అవసరమైన శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. అందులో అంగవైకల్యం నివారణ, తొలిదశలోనే గుర్తించడం అన్న అంశాలపై చేర్చవలసి ఉంది.

v. వికలాంగులు ఉన్న కుటుంబాలకు అంగవైకల్యంపై ప్రత్యేక పుస్తకాలు ప్రచురించి వారికి ఉచితంగా అందజేయాలి.

vi. మానవవనరుల అభివృద్ధి సంస్థలు సిబ్బందికి అవసరమైన సహాయక సేవలు అందించవలసి ఉంటుంది. ప్రత్యేక విద్య, క్లినికల్ సైకాలజి, ఫిజియోథెరపీ, ఆక్యుపేషనల్ థెరపి, ఆడియాలజీ, స్పీచ్ థెరపీ, వృత్తి శిక్షణ మరియు సలహాలు ఇవ్వడం మరియు సరిపోయేంత మంది సమాజసేవకులు అందుబాటులో ఉండేలా చూడాలి.

vii. మానసిక వైకల్యం మరియు జన్యువుల పరంగా వస్తున్న లేదా పుట్టుకతో వచ్చే అంగ వైకల్యాన్ని తగ్గించ వచ్చని కొత్తగా అధ్యయనాలు తేల్చిచెప్పాయి.

viii. సరైన ప్రణాళికలు వేసుకొని అంగవైకల్య ప్రభావాలను తగ్గించవచ్చు. ప్రస్తుతమున్న లభించే ఆరోగ్య పద్ధతిలోనే రెండో శ్రేణి అంగవైకల్యం రాకుండా నివారణ చేసేందుకు ప్రయత్నించవచ్చు.

ix. ఆరోగ్యం, పోషణ అంశాలపై తగిన విధంగా అవగాహన పెంచేందుకు ఎక్కువ దృష్టి పెట్టవలసి ఉంది. ముఖ్యంగా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, పారిశుద్ధ్యం పట్ల యుక్త వయస్సుగల బాలికలకు, గర్భవతులకు అలాగే మలిగర్భం దాల్చే మహిళలకు అవగాహన ఇవ్వడం జరగాలి. పాఠశాల స్థాయిలోనే అవగాహన పెంచే కార్యక్రమాలు చేపట్టి మరియు ఉపాధ్యాయుల శిక్షణలలో బాగంగా భోధించి వారికి అవగాహన కల్పించి నివారణ చేపట్టవచ్చును.

x. పిల్లలలో అంగవైకల్యాన్ని గుర్తించే కార్యక్రమాలను విరివిగా చేపట్టి వారిలో ఎక్కువ ప్రమాదములో ఉన్నవారిని గుర్తించాలి.

**II. పునరావాస కార్యక్రమాలు (** Programmes of Rehabilitation)

44. వైద్య మరియు పునరావాస సిబ్బంది ,అంగ వైకల్యం కలిగిన వారిని, వారి కుటుంబాల భాగస్వామ్యం, న్యాయ సంరక్షకులకు, సామాజిక బృందాల సహకారంతో వైద్య, విద్య మరియు సామాజిక పునరావాస కార్యక్రమాలు అభివృద్ధి చేయనున్నారు. ప్రభుత్వం పథకాలతో కలిసి పనిచేయడం వల్ల ఈ క్రింది ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది:

i. రాష్ట్ర స్థాయి కేంద్రాలు పునరావాస సేవల్లో భాగంగా మానవ వనరుల అభివృద్ధి, అధ్యయనము మరియు దీర్ఘకాలిక ప్రత్యేక పునరావాసాలు కల్పిస్తున్నాయి.

ii. సామాజిక ఆధారిత పునరావాస కార్యక్రమాలను ప్రోత్సహించాలి. వికలాంగులతో , వారి కుటుంబ సభ్యులు, సంరక్షకులతో ఏర్పడిన స్వయం సహాయక సంఘాలను పునరావాస కార్యక్రమాలలో చురుకుగా భాగస్వామ్యుల్ని చేయాలి.

iii. స్వచ్ఛంద సంస్థలు భాగస్వామ్యంతో వివిధ మానసిక అనారోగ్యంతో ఉన్న వారి సంక్షేమ కేంద్రాలను పంచాయతీ లేదా జిల్లా స్థాయిలోనూ ఏర్పాటు చేయడాన్ని ప్రోత్సహించాలి. ప్రత్యామ్నాయ్యంగా కుటుంబ సహాయ సంఘాలను ప్రోత్సహించి వారి ద్వారా మానసిక వికలాంగుల నిర్బంధ సంరక్షణా శాలలు ఏర్పాటు చేయాలి. దీనికి కుటుంబం, సామాజిక వాతావరణం సహకారం లేకపోయినా చేయవలసి ఉంటుంది.

iv. వృత్తి విద్య, సామాజిక నైపుణ్యాల శిక్షణ కోసం మానసిక వికలాంగులకు గృహ వసతితో కలిగిన పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసేముందు కొన్ని నిర్దిష్ట జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

**III. మానవ వనరుల అభివృద్ధి** (Human Resource Development)

45. మానవ వనరులను ఈ క్రింది అంశాలలో అభివృద్ధి చేయవలసి ఉంది.

i. ఆరోగ్య సంరక్షణ మరియు సామాజిక అంశాలు కలగలసి క్షేత్ర స్థాయిలో పని చేస్తున్న ప్రాథమిక కార్యకర్తలకు ముఖ్యంగా ఆంగన్ వాడి కార్యకర్తలుకు, నర్సులు లాంటి వారికి శిక్షణ ఇవ్వవలసి ఉంటుంది.

ii. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు ఆధ్వర్యంలో పని చేస్తున్న సిబ్బందికి సేవలు అందించే విషయాలపై శిక్షణ మరియు పునశ్చరణ తరగతులకు సహాయం చేయాలి.

iii. సామాజిక పరమైన నిర్ణయాలు తీసుకొనే స్థాయిలో ఉన్న పంచాయితీ, కుటుంబ పెద్దలకు మొదలగు వారికి శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

iv. సంరక్షకులుగా ఉన్న కుటుంబ సభ్యులకు శిక్షణ మరియు అవగాహన ఇవ్వాలి.

46. అంగ వైకల్యం కలిగిన పిల్లల విద్యా అవసరములు తీర్చడానికి గాను ఆ రంగంలో మానవవనరుల అభివృద్ధికి శిక్షణలు నిర్వహించాలి. ముఖ్యంగా విద్య, ప్రత్యేక విద్య, గృహంలోనే విద్య, పూర్వ ప్రాథమిక విద్య మొదలగునవి. ఈ క్రింది శిక్షణా కార్యక్రమాలు వివిధ ప్రత్యేక కలిగిన మరియు స్థాయిల వారికి సరిపోయేటట్లు అభివృద్ధి చేయాలి.

i. భాగస్వామ్య విద్యా పద్ధతి క్రింద ఉపాధ్యాయులకు శిక్షణా పుస్తకాలు

ii. ప్రత్యేక విద్య క్రింది డిప్లొమా, డిగ్రీ, మరియు ఉన్నత స్థాయి కార్యక్రమాలు

iii. గృహ ఆధారిత విద్య క్రింద సంరక్షకులకు, అలాగే వికలాంగులైన పెద్దలకు, వృద్ధుల సంరక్షణకు శిక్షణలు ఇవ్వడం

47. పునరావాస సిబ్బందికి శిక్షణా ప్రణాళిక భాద్యత లో భారత పునరావాస మండలి భాధ్యతాయుత సంస్థగా (nodal agency) వ్యవహరిస్తోంది. ఈ సంస్థ పాత్ర ఏమిటంటే వికలాంగ సంబంధించి నిర్దిష్టమైన శిక్షణను పంచ వర్ష ప్రణాళిక కార్యాచరణ ప్రణాళికను కూడా దృష్టిలో పెట్టుకొని రూపొందించి వెల్లడించాలి.

**IV. వికలాంగుల విద్య** (Education of Persons with Disabilities)

48. 2020 లోపుగా దేశంలో అంగవైకల్యం కలిగిన ప్రతి ఒక్క పిల్లలు సరైన పూర్వ ప్రాథమిక విద్య, ప్రాథమిక, ఉన్నత స్థాయి విద్యను చదువుకొని ఉండగలగాలి.

దీనికోసం ప్రత్యేకంగా ఈ క్రింది చర్యలు తీసుకోవలసి ఉంటుంది..అవి ఏమిటంటే -

i. అడ్డంకులు లేని మరియు అన్ని రకాల వికలాంగులకు అందుబాటులో పాఠశాలలు నిర్మించాలి ( భవనాలు, వెళ్ళే దారులు, మూత్రశాలలు, ఆట స్థలాలు, ప్రయోగ శాలలు, గ్రంథాలయాలు మొదలగునవి)
ii. తీవ్ర వికలాంగత్వంతో ఉన్నవారు కూడా అర్ధం చేసుకునే రీతిలో భోధనా పద్ధతులుమరియు భాష విభాగంలో ఉండాలి
iii. సాంకేతిక /ప్రత్యేక భోధనా పద్ధతులు /భోధనకు ఉపయోగపడు అంశాలు / నేర్చుకొను అంశాలు పాఠశాలలో కాని పాఠశాలల సమూహానికి దగ్గరగా గాని అందరికి అందుబాటులో సులభంగా లభ్యమయ్యేటట్లు ఉండాలి.
iv. భోధన/ నేర్చుకునే పరికరములు మరియు ఉపకరణములు .. చదువుకునే బొమ్మలు, బ్రెయిల్/ మాట్లాడే పుస్తకములు, సరిపోయే సాఫ్ట్ వేర్ మొదలగునవి అందుబాటులో ఉండేటట్లు చూడాలి. లైబ్రరీలకు, ఈ – లైబ్రరీలకు, బ్రెయిల్ లైబ్రరీలకు మరియు మాట్లాడే బొమ్మలకు, శిక్షణా గదులకు అవసరమైన నిధులు, ప్రోత్సాహక రుసుములు అందించాలి.
v. దేశంలో మిగిలిన ప్రాంతాలకు విస్తరించే విధంగా సారస్వత్రిక విద్య, దూరవిద్యలకు తగిన ప్రాచుర్యం కల్పించాలి.
vi. సైగలతో కూడిన భాష, ప్రత్యామ్నాయ మరియు అర్ధవంతమైన సమాచార (AAC) మరియు ఇతర పద్ధతులను ప్రవేశ పెట్టి వాటిని వ్యక్తుల మధ్య సమాచారానికి ఒక ఉపయోగపడే మాధ్యమంగా గుర్తించడం జరగాలి. అంతే గాక వాటికి ఒక ప్రామాణికత మరియు ప్రాచుర్యం కల్పించడం ఎంతో ముఖ్యం

vii. తక్కువ దూరం ఉండి మరియు సులభంగా చేరుకునే ప్రదేశాలలోనే పాఠశాలలు నెలకొల్పాలి. వాటితో పాటు తగిన ప్రత్యామ్నాయంగా ప్రయాణ పద్దతులను సమాజం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేయాలి.

viii. పాఠశాలలోనే తల్లిదండ్రుల – ఉపాధ్యాయుల సలహాలు ఇవ్వడం మరియు సమస్యల పరిష్కారం చేసే పద్ధతులు ప్రవేశ పెట్టాలి.

ix. ప్రాథమిక, ఉన్నత మరియు పై స్థాయి చదువులలో వికలాంగ బాలికలు చేరుతున్న వారు, మరియు మధ్యలో ఆగిపోతున్న వారు ఎంతమంది ఉన్నారోనని ప్రతి ఏడాది సమీక్షించ వలసిన ప్రత్యేక పద్ధతిను ఉండాలి.

x. చాలా మంది వికలాంగ పిల్లలు సాధారణ పాఠశాలలో చేరడం లేదు. వారిని ప్రత్యేక పాఠశాలల్లో చేర్పించి వారి చదువులు కొనసాగించేందుకు తగిన విద్యా సేవలు అందించవలసి ఉంది. సాంకేతిక పరంగా అభివృద్ధితో తులతూగేలా ప్రత్యేక పాఠశాలలు పున నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ పద్ధతులు వికలాంగుల పిల్లలు విద్యా ప్రధాన స్రవంతిలో కలిసి భాగస్వామ్యులవడానికి దోహదపడుతాయి.

xi. కొన్ని ప్రత్యేక సందర్బరాలలో, పరిస్థితులలో వికలాంగుల (అంగ వైకల్యరకం మరియు దాని స్థాయి) ఇంటి పరిస్థితులు, ప్రాధాన్యతలు బట్టి వారికి ఇంటి దగ్గరే విద్య అందించవలసి ఉంటుంది.

xii. వివిధ వికలాంగులకు కోర్సు కరికులం మరియు మదింపు పద్ధతులు వారి వారి స్థాయిని దృష్టిలో పెట్టుకొని తయారు చేయాలి. పరీక్షా పద్ధతి వికలాంగులకు చేరువగా, వారిస్థాయికి తగ్గట్టుగా ఉండాలి. కొన్ని విషయాలలో సడలింపులు ఉండాలి కూడా. ఉదాహరణకు లెక్కలు నేర్చుకొనే పద్ధతి, ఒకే రకమైన భాషలోనే చదవాలనడం మొదలగునవి. ఇంకా వారికి అవసరమైన వసతులు లెక్కల యంత్రం (కాల్యుకులేటర్) వినియోగించే వీలు, ఎక్కువ సమయం ఇవ్వడం, క్లార్క్ టేబుల్ వాడడం, స్క్రైబ్స్ మొదలగునవి అవసరమైనచో అందించవలసి ఉంటుంది.

xiii. వికలాంగుల కోసం సాధారణ చదువులో భాగస్వాములు చేయడానికి ఏర్పాటు చేస్తున్న ఆదర్శ పాఠశాలలు ప్రతి రాష్టంలోనూ /కేంద్ర పాలిత ప్రాంతాలలోనూ ఏర్పాటు చేయాలి

xiv. ప్రస్తుత జ్ఞాన సమాజంలో కంప్యూటర్లు ముఖ్యమైన కీలక భూమికను పోషిస్తున్నాయి. అంగ వైకల్యం ఉన్న ప్రతి విధ్యార్థి కంప్యూటర్ల వినియోగం చేసే విషయం తెలిసి ఉండేందుకు అవసరమైన కృషి జరగవలసి ఉంది.

xv. 6 సంవత్సరాలలోపు ఉన్న వికలాంగ పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలలో చేరడానికి అవసరమైన చర్యలు తీసుకోవలసి ఉంది.

xvi. మానసిక పునరావాస కేంద్రాలలో మానసిక వైకల్యం కలిగిన వారికి విద్యకు సంబంధించిన వసతులు అందించవలసి ఉంది.

xvii. అంగ వైకల్యం వారి శక్తి, సామర్థ్యాల పైన అవగాహన లేని చాలా పాఠశాలలు అంగ వైకల్యం కలిగిన వారిని తమ పాఠశాలలో చేర్చుకోవడానికి విముఖత చూపెడుతున్నాయి. అలాంటి పాఠశాలలను గుర్తించి అందులోని ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు (ప్రిన్సిపాల్) కు , ఇతర సిబ్బందికి అవగాహన పెంచు కార్యక్రమాలను చేపట్టాలి.

xviii. విద్య విషయంలో సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రస్తుతం సహాయం అందిస్తున్న ప్రత్యేక పాఠశాలలు కొద్ది పాటు మార్పులతో ఒక వనరుల లభ్యత కేంద్రాలుగా రూపుదిద్దుకోవలసి ఉంది.మానవ వనరుల మంత్రిత్వ శాఖ అవసరాన్ని అనుసరించి మరిన్ని ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పవలసి ఉంది.

xix. నేర్చుకోవడంలో ఇబ్బందులు పడుతుంటే వారికి ఉపయుక్తంగా వయోజన విద్య/ కాలక్షేప కేంద్రాలు ఏర్పాటు చేయవలసి ఉంది.

xx. ఉన్నత విద్యా సంస్థలలో చేరుటకు వికలాంగులకు ఉన్న 3 శాతం రిజర్వేషన్లు తప్పని సరిగా అమలు చేయించవలసి ఉంది. వికలాంగ విధ్యార్థుల విద్యా పరమైన అవసరాలు తీర్చడానికి గాను వికలాంగుల కోసం వారి సంరక్షణా కేంద్రాలు ఏర్పాటు చేసే విశ్వ విద్యాలయాలు, కాలేజీలు మరియు వృత్తి పరమైన విద్యా సంస్థలకు ఆర్థిక సహాయం చేయాలి. అలాగే వికలాంగుల విధ్యార్థులకు తమ ప్రాంగణంలో తరగతి గదులు, వసతి గృహాలు మరియు కాఫీశాలలు మరియు ఇతర వసతులు కల్పించే విద్యా సంస్థలను ప్రోత్సహించాలి.

xxi. వికలాంగ పిల్లల సమస్యలు వాటి నిర్వహణ పై ఉద్యోగంలో కొత్తగా చేరిన ఉపాధ్యాయులకు ఇచ్చే శిక్షణలోను మరియు పునశ్చరణ శిక్షణలో ఓ పాఠ్యాంశం గా చేర్చాలి.

49. వికలాంగుల విద్యకు సంబంధించి అన్ని విషయాలను సమన్వయం చేయడానికి భాధ్యతను (నోడల్) మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ కు అప్పజెప్పారు.

## V. ఉద్యోగం (Employment)

50.అంగ వైకల్యంతో ఉన్న వారికి ఉద్యోగాలు కల్పించేందుకు ఈక్రింది చర్యలు తీసుకోవలసి ఉంటుంది :

i. ఎవరైతే వికలాంగత్వతో ముఖ్యంగా తీవ్రమైన లేదా బహుళ వికలాంగత్వంతో భాదపడుతున్న వారికి ఎవరైతే చేయగలరో వారికి ఇంటిఆవరణలోనే సరైన ఆదాయం కల్పించు కార్యక్రమాలు అభివృద్ధి చేయాలి. వికలాంగులకు మరియు వారి సంరక్షకులకు ఉద్దేశించిన ఉపాధి కల్పనకు మరియు ఉద్యోగాలకు సంబంధించిన శిక్షణకు (కోచింగ్) లను ప్రోత్సహించాల్సి ఉంది.

ii. శిక్షణా కేంద్రాలు, ఫ్యాక్టరీలు, పరిశ్రమలు మరియు కార్యాలయాలు మొదలగున వాటిలో వికలాంగులకు ఎలాంటి సమస్యలు లేకుండా వారు పనిచేసేందుకు అవసరమైతే యంత్రాల రూపకల్పన ,పని చేసే స్థలం, పని వాతావరణం తదితర వసతులలో మార్పులు చేసేందుకు పూనుకోవాలి.

iii. వికలాంగులు ఉత్పత్తి చేసే వస్తువులకు మార్కెటింగ్ సేవలు అందించడం కోసం మార్కెటింగ్ బోర్డు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (DRDAs),ప్రైవేటు సంస్థలు మరియు స్వచ్ఛంద సంస్థలకు తగిన విధంగా సహాయం అందించాలి.

iv. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలలో వికలాంగులకు చోటు కల్పించాలి. చట్ట ప్రకారం వారికి రావలసిన 3 శాతం రిజర్వేషన్లు చట్టం మేరకు దక్కేటట్లు చూడాలి.

## VI. అడ్డంకులు లేని స్వేచ్ఛాయుత వాతావరణం (Barrier-free environment)

51. వికలాంగులకు అడ్డంకులు లేని స్వేచ్ఛాయుత వాతావరణం కల్పనకు ఈ క్రింది వ్యూహ్యాలు అమలు చేయవలసి ఉంటుంది:

i. ప్రజా భవనాలు (కార్యాలయాలు మరియు ఉల్లాసమునిచ్చు కేంద్రాలు), ప్రయాణ సౌకర్యాలు.. ముఖ్యంగా రోడ్లు, సబ్ వేలు మరియు రోడ్డు ప్రక్కల నిర్మించు నడక బాటలు, రైల్వే ఫ్లాట్ ఫారమ్ లు , బస్సు ఆగు స్థలములు/ బస్టాండులు, ఓడరేవులు, విమానాశ్రయములు, ప్రయాణ పద్ధతులు ( బస్సు, రైలు, విమానం మరియు జలమార్గాలు), ఆటస్థలములు, ఖాళీ స్థలాలు మొదలగునవి. వికలాంగులకు అందుబాటులోకి తేవాలి.

ii. సైగలతో కూడిన భాషను అన్ని ప్రజా కార్యక్రమాలలోనూ ప్రోత్సహించాలి.

iii. ఆర్కిటెక్స్ మరియు సివిల్ ఇంజనీరు కోర్సులలో ఉన్న కరికులంను మార్చాలి. వికలాంగుల సమస్యలకు సంబంధించి వారికి ఎలాంటి అడ్డంకులు లేని భవనాలు నిర్మించే విధంగా పరిగణలోనికి తీసుకోవాలి. ప్రభుత్వ సివిల్ ఇంజనీర్లకు ఇచ్చే ఉద్యోగ శిక్షణలో ఈ అంశాలను పాఠ్యాంశాలుగా పొందు పరచాలి.

iv. ప్రజలకోసం నిర్మిస్తున్న అన్ని భవనాలలో వికలాంగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గాను సమగ్రమైన భవన నిర్మాణ నియమావళిని రూపొందించుకోవాలి. దేశంలోని అన్ని రాష్ట్రాలు, మునిసిపల్ శాఖలు, మరియు పంచాయితీ రాజ్ లాంటి సంస్థలలో ఒక ప్రామాణికమైన నియమావళిని తయారు చేసుకోవాలి. దీనిని ప్రజలకోసం కొత్తగా నిర్మించు భవనాలలో వికలాంగులకు ఎలాంటి ఇబ్బంది లేనట్టు నిర్మించేటట్లు చూడాలి.

v. రా,ష్ట్ర రవాణాసంస్థ తను నడుపుతున్న అన్ని బస్సులలో వికలాంగులకు ఎలాంటి ఇబ్బంది లేని విధంగా వారికి అనుగుణమైన పద్దతులను అవలంభించాలి. రైల్వేలు తమ దశల వారీగా రైలు కోచ్ లు వికలాంగులకు అనుకూలంగా మార్చాలి. దాంతో పాటు ఫ్లాట్ ఫామ్ లు మరియు భవనాలు, స్నానగదులు మరియు ఇతర వసతులను వికలాంగులకు ఎలాంటి సమస్యలు లేకుండా నిర్మించాలి.

vi. ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలోని పరిశ్రమలు, కార్యాలయములు, ప్రజా వినియోగ స్థలాలలో వారి వికలాంగఉద్యోగులు పనిచేయటానికి అనుకూలంగా నిర్మించాలి. భద్రతా పరమైన ప్రమాణాలను తప్పక పాటించే చర్యలు తీసుకోవాలి.

vii. దేశంలో ఇంటర్నెట్ వాతావరణంలో వికలాంగులకు బాగా సులభంగా ఉండే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

viii. ప్రజావినియోగం కోసం నిర్మించు అన్ని రకాల భవనాలను అవి వికలాంగుల వినియోగానికి అనుకూలంగా ఉన్నదా లేదా అన్నది ఆడిటర్ల ద్వారా మదింపు చేయించాలి. దీనికోసం వృత్తి పరంగా గుర్తింపు కలిగిన ఆడిటర్ల సేవలు వినియోగించుకోవాలి.

ix. వికలాంగుల అవసరాలు తీర్చే విధంగా బ్యాంకులు పద్దతులను మార్చుకొని వారిని ప్రోత్సహించాలి.

x. వికలాంగులకు సమాచార సేవలు మరియు ప్రజా దస్తావేజులు అందుబాటులో ఉండే విధంగా చూడాలి. బ్రైయిల్ , టేప్ సేవలు, పెద్ద ప్రచురణలు మరియు ఇతరత్రా సరిపోయే సాంకేతిక పరితజ్ఞానం ఉపయోగించి కంటి చూపు సక్రమంగా లేని వారికి కూడా సమాచారం అందించాలి.

## VII. సామాజిక భద్రత లేదా రక్షణ (Social Protection)

52. సరైన సామాజిక భద్రతకోసం ఈ క్రింది చర్యలు తీసుకోవలసి ఉంటుంది. :-

i. వికలాంగులకు ఉన్న పన్ను మినహాయింపుకోసం కేటాయించిన గ్రాంటులు క్రమపద్ధతిన సమీక్షించుకోవాలి. వాటి వివరాలు ఒక దగ్గరకు చేర్చి ఇంకా ఏమైనా పన్ను మినహాయింపు మరియు ఇతర పన్నుల మినహాయింపులు అందుబాటులో ఉన్నాయా లేవా అనేది పరిశీలించ వచ్చును.

ii. వికలాంగులకు నిరుద్యోగ భృతి మరియు ఫించన్లు రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు ఇచ్చి ప్రోత్సహించాలి.

iii. ప్రత్యేక వికలాంగత్వం ఉన్న వారికి జీవిత భీమా సంస్థ బీమా సౌకర్యం కల్పించాలి.. అలాగే అన్ని రకాల బీమా సంస్థలు కూడా వికలాంగులను ప్రక్కన పెట్టకుండా వారికి బీమాను కల్పించి ప్రోత్సహించాలి.

## VIII. అధ్యయనం (Research)

53. వికలాంగుల ప్రోత్సాహం కలిగి విధంగా అంతర్జాతీయ సహకారంతో నూతన సాంకేతిక అభివృద్ధి కొరకు అధ్యయనం ఉపయోగపడుతుంది. ఎక్కడ అవసరమైతే అక్కడ అధ్యయన ఫలితాలు అందరికీ అందుబాటులో ఉండేలా, తెలిసేలా ఉండాలి. ఇది ఈ క్రింది అంశాలపై దృష్టి సారించవలసి ఉంది. :-

i. సామాజిక,సాంస్కృతిక అంశాలలో వికలాంగత్వం అనేది ఒకదానికొకటి ముడిపడినది. ఇది వికలాంగుల సామాజిక గుణగుణాలు మరియు వ్యక్తుల నడవడి పై ఆధారపడి ఉంటాయి.

ii. వికలాంగుల విద్యకు సంబంధించి సామాజిక కొలమానాలను అభివృద్ధి చేయవలసి ఉంది. ఉండాలి. వారిని చుట్టుముట్టి ఉన్న సమస్యను విశ్లేషించుకొని కార్యక్రమాలు రూపొందించుకొని ఆ మేరకు అవకాశాలను అంది పుచ్చుకోవాలి.

iii. వికలాంగుల ఉద్యోగాల స్థితి లో ఏ వికలాంగులకు ఎన్ని అవకాశాలు పొందారో ననేది పూర్తి వివరాలు సేకరించవలసి ఉంటుంది. ముఖ్యంగా ప్రమాదాల వల్ల మరియు ఇతర విపత్తుల వల్ల వికలాంగులైన వారి వివరాలు ఉండాలి.

iv. వికలాంగులకు సంబంధించిన సంఘటనలను మరియు వాటి రకాలను అధ్యయనం చేయవలసి ఉంది.

v. జన్యు పరంగా అధ్యయనాలు చేపట్టి వికలాంగుల సంఘటనలు తగ్గించేందుకు భారత వైద్య అధ్యయన మండలి ద్వారా చేపట్టాలి.

vi. సాంకేతిక అధ్యయన పరిజ్ఞానం ఉపయోగించుకొని దానిని వికలాంగుల వ్యక్తిగతంగా వెళ్లగలగడం , నోటి మాట / శరీర భాషతో సమాచారం అందించడం, వారు రోజు వారీ ఉపయోగించు వస్తువుల రూపకల్పన మొదలగునవి. తక్కువ ఖర్చుతో, మరియు వినియోగించే వారికి సౌలభ్యంగా మరియు మన్నిక పెంచే విధంగా వస్తువులను సాంకేతిక సంస్థలతో కలసి అభివృద్ధి చేయవలసి ఉంటుంది.

54. పునరావాస సాంకేతిక కేంద్రాన్ని శాస్త్ర మరియు సాంకేతిక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి. ఈ కేంద్రం ద్వారా వివిధ రకాల అధ్యయనములు మరియు అభివృద్ధి తో సమన్వయం చేయ వలసి ఉంటుంది. దీంతో పాటు పరీక్షించడం మరియు సాంకేతిక ధృవీకరణలు ఇవ్వడం, శిక్షణలు మొదలగునవి చేయాలి. వికలాంగులకు సమాచార సాంకేతిక అంశాలలో సరిపోయేటువంటి హార్డ్ వేర్, సాఫ్ట్ వేర్ లను రూపొందించవలసి ఉంది.

**IX. ఆటలు, ఉల్లాస మరియు సాంస్కృతిక కార్యక్రమాలు** (Sports, Recreation and Cultural activities)

55. ఆటలు, ఉల్లాస మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో సమాన అవకాశములకు ఈ క్రింది చర్యలు తీసుకోవలసి ఉంటుంది. : -

i. ఉల్లాస కార్యక్రమాలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు మరియు ఆటలు, హోటల్లు, బీచ్ లు , ఆట స్థలాలు, ఆడిటోరియంలు, వ్యాయామశాలలు మొదలగున స్థలాలు అందుబాటులో ఉండేటట్లు చూడాలి.

ii. ప్రయాణ సంస్థలు, హోటళ్ళు, స్వచ్ఛంద సంస్థలు మరియు ఇతర వినోద కార్యక్రమాలలో నున్న సంస్థలు తమ కార్య క్రమాలలోనూ, ప్రయాణ అవకాశములలోనూ తప్పని సరిగా వికలాంగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారందరికీ సేవలు అందించాలి.

iii. వివిధ ఆటలలో ప్రతిభావంతులైన వికలాంగులకు స్థానిక స్వచ్చంద సంస్థల ద్వారా తగిన సహాయ సహకారం అందించడం జరగాలి.

iv. వికలాంగులతో ఏర్పాటైన ఆటల సంస్థలను మరియు సాంస్కృతిక సంఘాలను ప్రోత్సహించాలి. వికలాంగులైన ఆటగాళ్ళు జాతీయ, అంతర్జాతీయ ఆటలలో పాల్గొనేందుకు తగిన సహాయం అందించే పద్ధతి ఉండాలి.

v. జాతీయ స్థాయిలో ఆటలలో వికలాంగుల ఆటగాళ్ళకు ప్రతిభా అవార్డు ప్రవేశ పెట్టాలి.

vi. 56. వికలాంగులకు సంబంధించిన అన్ని విషయాల అమలు భాద్యతగల (నోడల్) సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ గా ఈ విధానం అమలుకు సమన్వయం చేయాలి.

vii. 57. వివిధ మంత్రిత్వ శాఖలతో ఒక సమన్వయ సంఘం ఏర్పాటై జాతీయ విధానం అమలుకు సంబంధించిన అన్ని విషయాలను పరిశీలించాలి. దీనికి సంబంధించిన ప్రముఖ స్వచ్చంద సంస్థలు, వికలాంగుల ప్రజా సంఘాలు, సంప్రదింపుల సంఘాలు మరియు తల్లిదండ్రులు మరియు సంరక్షకుతో ఏర్పడిన కుటుంబ సంఘాలు , నిపుణులు మరియు ఉద్యోగులు ఈ సమన్వయ సంఘంలో సభ్యులుగా ఉంటే మంచిది. ఇదేలాంటి పద్ధతిని రాష్ట్ర, మరియు జిల్లా స్థాయిలలో ఏర్పాటుకు ప్రోత్సహించాలి. పంచాయితీ రాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థలు జిల్లా స్థాయిలోని జిల్లా వికలాంగుల పునరావాస కేంద్రాలతో కలసి జాతీయ విధానం అమలను సమన్వయం చేసుకొని పనిచేయాలి.

viii. 58. భద్రతా వ్యవహారాలు, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, గ్రామీణ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి, యువజన వ్యవహారాలు మరియు ఆటలు, రైల్వేలు, శాస్త్ర సాంకేతిక , గణాంక శాస్త్రం మరియు కార్య క్రమాల అమలు, లేబర్, పంచాయితీ రాజ్ మరియు ప్రాథమిక విద్య మరియు అక్ష్యరాస్యత , ఉన్నత విద్య, రోడ్డు రవాణా మరియు హైవేలు, ప్రజా వ్యాపారాలు, రెవిన్యూ, మహిళా మరియు చిన్న పిల్లల అభివృద్ధి , సమాచార సాంకేతిక మరియు సిబ్బంది శిక్షణలు ఏర్పాటుకు అవసరమైన విధానాల అమలు పద్ధతులు ఉండాలి. ఓ పంచ వర్ష ప్రణాళిక మరియు వార్షిక ప్రణాళిక ద్వారా నిధుల కేటాయింపు లక్ష్యాల నిర్ధారించాలి.

ix. 59.కేంద్రంలోని వికలాంగులకు సంబంధించిన ముఖ్య కమీషనర్ మరియు రాష్ట్ర స్థాయిలోని రాష్ట్ర కమీషనర్లు జాతీయ విధానం అమలులో చట్టబద్ధమైన బాధ్యతలతో పాటు కీలక పాత్ర పోషించ వలసి ఉంది.

x. 60.పంచాయితీ రాజ్ సంస్థలు కూడా వికలాంగుల జాతీయ విధానం అమలులో ముఖ్య భూమికను పోషించవలసి ఉంది. స్థానికంగా ఉన్న వికలాంగుల సమస్యలను అధిగమించడానికి జిల్లా, రాష్ట్ర ప్రణాళికలతో కలసి సరైన కార్యక్రమాలను అమలు చేయవలసి ఉంది. ఈ సంస్థలు వికలాంగులకు సంబంధించిన అంశాలతో కూడిన ప్రాజెక్టులను తమ కార్యక్రమాలతో సమ్మిళితం చేసుకోవలసిన అవసరం ఉంది.

xi. 61. జాతీయ విధానం అమలులో దీర్ఘకాలిక మన్నిక ఉండే విధంగా మౌళిక సదుపాయాలను ఇవ్వడం మరియు వాటి నిర్వహణ కల్పించాలి. మౌళిక సదుపాయాల నిర్వహణ మరియు వాటి నిర్వహణకు అయ్యే ఖర్చుకు అవసరమైన వనరులను ప్రైవేటు రంగం నుండి సమీకరణలో సామాజిక సంఘాలు నాయకత్వం వహించాల్సి ఉంది. ఈ చర్యలు కేవలం బరువు తగ్గించుకునేందుకు మాత్రమే కాకుండా సామాజికంగా ఉన్న భాద్యతలను వ్యక్తులు, ప్రైవేటు సంస్థలకు ఉండాలన్న భావన కూడా ఓ కారణం.

xii. 62. ప్రతి అయిదు సంవత్సరాలకు ఒకసారి జాతీయ విధానం అమలు పై సమగ్రమైన సమీక్షను జరిపాలి. జాతీయ స్థాయిలో సదస్సు నిర్వహించి వచ్చే సలహాలను, తీర్మానాలను అనుసరించి అమలు స్థితి ఎలా ఉంది వచ్చే అయిదు సంవత్సరాలకు ఏమి చేయాలి అనేది ఒక ప్రణాళికా పరమైన నివేదికను తయారు చేసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు వారి వారి పరిధిలో రాష్ట విధానాలు మరియు అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయమని కోరుతున్నాం.